



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com


నిజామాబాద్
కామారెడ్డి

మంగళవారం 13 జనవరి 2026 9 పేజీలు

# ప్రభుత్వానికి... ప్రజలకు మధ్య వారధిగా సూర్య

## - సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రముఖులు



**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

ప్రభుత్వం..ప్రజల మధ్య బలమైన వారధిగా నిలుస్తూ విశ్వసనీయ జర్నలిజంతో ముందుకు సాగుతున్న సూర్య దినపత్రిక 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను సోమవారం నిజామాబాద్ జిల్లాలో ప్రముఖులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు ముఖేష్ గౌడ్ సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్‌ను తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య క్యాలెండర్‌ను ప్రారంభించారు. అదేవిధంగా నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ కూడా క్యాలెండర్‌ను ఆవిష్కరించి సూర్య దినపత్రిక మరింతగా అభివృద్ధి (మిగతా 2లో)







### వేగవంతంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్

# రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణ పనులు

## - ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క

## - పనుల ప్రగతిపై వీ.సీ ద్వారా కలెక్టర్లతో సమీక్ష



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

తెలంగాణ సమాజం ప్రపంచంతో పోటీపడే విధంగా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క సూచించారు. సోమవారం ఆయన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తదితరులతో కలిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనుల ప్రగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా, ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒక్కో జిల్లా వారీగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణాల స్థితిగతుల గురించి డిప్యూటీ సీఎం వివరాలు అడిగి (మిగతా 2లో)




### కామారెడ్డిలో భారీ అభివృద్ధి పనులకు

# షబ్బీర్ అలీ శంకుస్థాపన



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిం దని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ సోమవారం కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించి, కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థా పన చేసి, పనులను ప్రారంభించారు. షబ్బీర్ అలీ సోమవారం 6వవార్డు (సరంపల్లి పాత రాజంపేట)లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పనులు ప్రారంభించారు. 13వ వార్డు (టేక్రియాల్)మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ సీసీ రోడ్ల పనులకు శ్రీకారం చుట్టారు. 1వ వార్డు( అడ్లూరు ) వార్డు అభివృద్ధిలో భాగంగా పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సిసి రోడ్లు డ్రైనేజీలు శంకు స్థాపన చేసి పనులను ప్రారంభించినారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో (మిగతా 2లో)


జన్మదిన శుభాకాంక్షలు



నేడు తన జన్మదినాన్ని జరుపుకుంటున్న యువకిశోరం బల్ల కిషోర్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. కిషోర్ ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఆయన చేపట్టే ప్రతి కార్యంలో విజయం సాధించి, కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాం. దేవుని ఆశీస్సులతో కిషోర్ జీవితంలో మరెన్నో మధుర క్షణాలు నిండాలని, భవిష్యత్తు వెలుగులమయంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాం.

Happy birthday! Happy bi

ఇట్లు
మీ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, స్నేహితులు




# వేగవంతంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణ పనులు

*(మొదటి పేజి తరువాయి)*

తెలుసుకున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏ వేదికలైనా కూడా తెలంగాణ ప్రాంత విద్యార్థులు ప్రతిభా, పాటవాలను ప్రదర్శించి ఉజ్వల భవిష్యత్తు పొందాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళను మంజూరు చేసిందని అన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యా బోధన, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, అన్ని రకాల మౌలిక సదుపాయాలతో ఈ విద్యా సంస్థలను ఆదర్శంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీ.సీ అనే విభజన రేఖలను చెరిపివేస్తూ, అన్ని వర్గాల వారు ఒకే చోట నాణ్యతతో కూడిన విద్యా వసతి పొందేలా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వీటి నిర్మాణాలు త్వరితగతిన జరిగేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. మంజూరీలు తెలుపబడిన చోట అన్ని సెగ్మెంట్లలో తక్షణమే పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని, ఎక్కడైనా భూసేకరణ సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని దిశానిర్దేశం చేశారు. పనులకు శ్రీకారం చుట్టిన జిల్లాలలో క్రమం తప్పకుండా పనుల ప్రగతిని క్షేత్రస్థాయి సందర్శన ద్వారా పర్యవేక్షించాలని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణాలకు నిధులు సిద్ధంగా ఉన్నాయని, మైల్ స్టోన్ ప్రకారం పనులు జరుగుతూ, నిర్దేశిత గడువు లోపు పూర్తయ్యేలా మిషన్ మోడ్ లో కృషి చేయాలన్నారు. బిల్లుల చెల్లింపులలో ఎంతమాత్రం ఇబ్బంది ఉండదని, ప్రతి పక్షం రోజులకు ఒకసారి బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకున్నామని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. చారిత్రాత్మకంగా నిలువనున్న ఈ సమీకృత విద్యా సంస్థల నిర్మాణాలు నాణ్యతతో, నిర్దేశిత ప్రమాణాల మేరకు పూర్తయ్యేలా చొరవ చూపాలన్నారు. వివిధ దశలలో నాణ్యతను తనిఖీ చేసేందుకు ప్రత్యేకంగా థర్డ్ పార్టీ ఇన్స్ పెక్షన్ టీంలను ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున సకాలంలో వీటి నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఎక్కడైనా స్థల సేకరణ విషయమై ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని, వాటిని తక్షణమే పరిష్కరించడం జరుగుతుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో మేనేజింగ్ డైరెక్టర్ గణపతిరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో భారీ అభివృద్ధి పనులకు షబ్బీర్ అలీ శంకుస్థాపన

*(మొదటి పేజి తరువాయి)*

షబ్బీర్ అలీ మాట్లాడుతూ మేము చేసిన అభివృద్ధిని చూపిస్తూనే ప్రజల ముందుకు వస్తున్నాం. విద్వేష ప్రసంగాలు ఎవరి కడుపు నింపవు, అవి మనుషుల మధ్య దూరాన్ని మాత్రమే పెంచుతాయి.రెచ్చగొట్టే మాటలకు మోసపోకుండా, అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి. అభివృద్ధి మా అజెండా మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యం. మేము చేసిన పనులను చూసి ఓటు వేయాలని ప్రజలను కోరుతున్నాం. ?మతాల మధ్య విద్వేషాలు సృష్టించే వారికి ఓటుతో బుద్ధి చెప్పి, వారిని ఇంటి వద్దే కూర్చోబెట్టాలి. సమస్యలను పరిష్కరించే వారికే అండగా ఉండండి. ?ప్రజల కష్టసుఖాల్లో తోడుంటూ, నిత్యం అందుబాటులో ఉండే కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు తెలపండి. ?కామారెడ్డి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను వేగవంతం చేస్తోంది?గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో 'బీటీ' రోడ్ల నిర్మాణం మరియు మురుగునీటి కాలువల ఆధునికీకరణ.?ప్రభుత్వ పాఠశాలలను 'అమ్మ ఆదర్శ పాఠశాలల' కింద అభివృద్ధి చేయడం,ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య పరికరాలు, మందుల అందు బాటు. ఉంచి పేదలకు వైద్యం అందిస్తున్నాం ఇందిరమ్మ ఇండ్లు సొంత స్థలం ఉన్న పేదలకు ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం అందించే ప్రక్రియను వేగవంతం చేస్తున్నాం ?మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ద్వారా ఆర్థిక వెసులుబాటు కల్పిస్తున్నము ?రైతు భరోసా రైతులకు పెట్టుబడి సాయం, రుణమాఫీ ప్రక్రియ ద్వారా అన్నదాతలకు అండగా నిలవడం.మాటల ప్రభుత్వం కాదు, ఇది చేతల ప్రభుత్వం" అని నిరూపిస్తూ అభివృద్ధి చేసి కామారెడ్డి రూపు రేఖలు మార్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి... ప్రజలకు మధ్య వారధిగా సూర్య

*(మొదటి పేజి తరువాయి)*

చెందాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడిన వారు ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర అత్యంత కీలకమని, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సూర్య దినపత్రిక విశేష కృషి చేస్తోందని ప్రశంసించారు. నిష్పక్షపాతమైన వార్తలతో, ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న సూర్య దినపత్రిక భవిష్యత్తులో మరింత ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు.ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా బ్యూరో సతీష్, స్టాఫ్ రిపోర్టర్ అరుణ్, విలేకరి గంగారంతో పాటు పత్రికా ప్రతినిధులు,




ప్రముఖులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

## - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్ , మున్సిపాలిటీల ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తుది ఓటరు జాబితా ప్రకటన, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించి, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, సెక్టోరియల్ అధికారులు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, ఎఫ్ ఎస్ టి,ఎస్ ఎస్ టి,ఎస్ ఓ లకు శిక్షణ, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేసి, జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని తెలిపారు. అంతకుముందు రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఫోటో ఓటరు తుది



జాబితా ప్రకటించడం జరుగుతుందని, 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన, పరిష్కారం 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీవో వీణ,తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సూర్య నేటి దినపత్రిక క్యాలండర్ ను ఆవిష్కరించిన కాలభైరవ స్వామి ట్రస్ట్ చైర్మన్ చింతల శంకర్ నేత

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి 09**

సూర్య నేటి దిన పత్రిక 2026 క్యాలెండర్ ను సోమవారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో సూర్య నేటి దినపత్రిక జిల్లా ప్రతినిధి నక్క సిద్ధి రాములు ఆధ్వర్యంలో రామారెడ్డి శ్రీ కాలభైరవ స్వామి ఆలయకమిటి చైర్మన్ చింతల శంకర్ నేత చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సూర్య పత్రిక నిజాలను నిక్కచ్చిగా రాసి ప్రజల గుండెలను కొల్లగొట్టిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు , సూర్య యాజమాన్యానికి అందులో పనిచేస్తున్న పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వీరి తోపాటు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామరెడ్డి జిల్లా ఇంచార్జ్ కాముని సుదర్శన్,బిసి నేతలు,సూర్య జిల్లా ప్రతినిధి నక్క సిద్ధిరాములు, ఎల్లారెడ్డి నియోజకవర్గ సూర్య ఇంచార్జ్ ఆకుల వెంకట్,విలేకరులు పంబల్ల శ్రీనివాస్, నర్సింలు,నక్క మహేష్ తో పాటు మరికొంతమంది విలేకరులు,నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి 90 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి ఆయా దరఖాస్తులు అధికారులకు ఇస్తూ పెండింగ్ లో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు విక్టర్ మదన్ మోహన్, సీఈఓ చందర్, ఆర్డిఓ వీణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధ తాళలేక యువకుడి ఆత్మహత్య

**సూర్య రెంజల్**



చేసిన అప్పుల బాధలు తాళలేక యువకుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళితే రెంజల్ మండలంలోని కూనేపల్లి గ్రామానికి చెందిన పేరుమండ్ల సంజయ్(28) అనే యువకుడు ఇంట్లోనే సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి తండ్రి పెరుమండ్ల కిష్టయ్య ఫిర్యాదు పేర్కొన్న విషయం, గత కొన్ని సంవత్సరాల నుండి మృతుడు ఎటువంటి పనిచేయక, జులాయిగా ఇక తిరుగుతూ, మద్యానికి బానిసై, బయట వ్యక్తుల వద్ద అప్పులు చేసి జల సాలు చేయడం జరిగిందని, అలాగే ఆన్లైన్ యాప్ ల వద్ద లోన్ తీసుకున్నాడని వాటిని కట్టడానికి తల్లిదండ్రులు సుమారు రెండు లక్షలకు పైగా డబ్బులను చెల్లించారని, కానీ ఎడల లోన్ యాప్ లో డబ్బులు చెల్లించక పోవడంతో అప్పుల బాధలు తాళలేక ఈ ఆత్మహత్యకు పాల్పడ్డాడని తండ్రి ఫిర్యాదుల పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# రైలు ఢీకొని వ్యక్తి మృతి...

**సూర్య ఇందూరు**



ప్రమాదవశాత్తు పట్టాలు దాటుచుండగా రైలు ఢీ కొని వ్యక్తి మృతి చెందాడు.ఈ ఘటన నిజామాబాద్ నగరంలోని అర్సపల్లి వద్ద చోటుచేసుకుంది.నిజామాబాద్ నగరంలోని ఆటోనగర్ కు చెందిన షేక్ కాజా అర్సపల్లి రైల్వే పట్టాలు దాటుతున్న క్రమంలో అటు వైపుగా వెళ్తున్న బోధన్ ప్యాసింజర్ రైలు ప్రమాదవశాత్తు ఢీకొని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.అక్కడే ఉన్న స్థానికులు గమనించి రైల్వే పోస్టులు సమాచారం ఇవ్వగా పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మున్సిపల్ బరిలో నార్ల నందకిషోర్



సూర్య బాన్సువాడ. బాన్సువాడ మున్సిపాలిటీ రాజకీయాలు మరోసారి ఉత్కంఠ భరితంగా మారుతున్నాయి. మున్సిపల్ ఎన్నికలవేళ మరోసారి కౌన్సిలర్‌గా బరిలో నిలవడానికి 14వ వార్డు మాజీ కౌన్సిలర్ నార్ల నంద కిషోర్ సిద్ధమవుతున్నారు.ప్రజలతో మమేకమై,అభివృద్ధిని ప్రధాన అజెండాగా ముందు కు తీసుకెళ్లిన నాయకుడిగా ఆయనకు పట్టణంలో మంచి గుర్తింపు ఉంది.మున్సిపాలిటీ ఏర్పడిన తొలి ఎన్నికల్లోనే 14వ వార్డు నుంచి ఘన విజ యం సాధించిన నార్ల నంద కిషోర్,ఆ తర్వాత తన పదవీ కాలంలో వార్డును అభివృద్ధి పథంలో నడి పించారు.బాన్సువాడ అభివృద్ధి ప్రదాతగా పేరున్న నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులు,సహకారంతో మిస్త్రి గల్లి,జండా గల్లి,గాంధీ చౌక్ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ,పారిశుద్ధ్య పనులను మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన సౌకర్యాలుకల్పించారు.పేదల సంక్షేమానికి కూడా ఆయన ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. అర్హులైన వారికి 30 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయించడంతోపాటు,స్వయంగా ఇల్లు నిర్మించుకున్న మరో 15 మందికి డబుల్ బెడ్ రూమ్ పథకం బిల్లులు ఇప్పించి ప్రభుత్వ సహా యాన్ని అందించారు. కళ్యాణ్ లక్ష్మి,షాదీ ముబా రక్ లాంటి పథకాలు సకాలంలో అందేలా కృషి చేశారు.ఈ చర్యలతో నార్ల నంద కిషోర్‌కు వార్డు ప్రజల్లో విశేషఆదరణలభించింది.రాజకీయంగా కూడా నంద కిషోర్‌కు బలమైన సంబంధాలు ఉన్నాయి.రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్‌తో సన్నిహిత సంబం ధాలు ఉండటంతో పాటు,ఎన్ ఎస్ యు ఐ నుండి ప్రస్తుత పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌తో ఏర్ప డిన సాన్నిహిత్యం ఆయన రాజకీయ ప్రయా ణానికి అదనపుబలంగామారింది.అప్పట్లో నార్ల నంద కిషోర్ యూత్ కాంగ్రెస్లో చురుకుగా పని చేశారు. శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకుడు భాస్కర్ రెడ్డి, రాష్ట్ర స్థాయి నేత కాసుల బాలరాజ్ ఆశీస్సులతో మరోసారి మున్సిపల్ బరిలో నిలబడి విజయాన్ని సాధిం చాలనే లక్ష్యంతో నార్ల నందకిషోర్ తన రాజకీయ కార్యకలాపాలను మరింత వేగవంతం చేస్తున్నా రు.అభివృద్ధి, ప్రజా సంబంధాలు,సంక్షేమ కార్య క్రమాలే తన ప్రధాన బలమని భావిస్తున్న నార్ల నందకిషోర్, ఈసారి కూడా ప్రజల మద్దతుతో మరోసారి విజయం సాధిస్తారనే అంచనాలు రాజకీయవర్గాల్లోవ్యక్తమవుతున్నాయి.నార్ల ఫ్యామిలీకి రాజకీయ చరిత్ర,మంచి కుటుంబ నేపథ్యం కలిగి ఉండడం కూడా ఆయనకు కలిసి వచ్చే అంశం.

## రౌడీ షీటర్ బర్సాత్ అమేర్ జిల్లా బహిష్కరణ



సూర్య ఇందూర్
నిజామాబాద్ నగరంలో గత కొన్ని రోజుల నుండి రౌడీషీటర్ గా చలా మణి అవుతున్న బర్సాత్ అమెర్ ను పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య నిజామాబాద్ జిల్లా నుండి బహిష్కరణ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సదరు రౌడీషీటర్ నిజామాబాద్ జిల్లాలో వివిధ నేరాలు చేసి 22 కేసులలో ఇన్వాల్వ్ అయ్యి ఉన్నాడు. ఇతను గత 6 సంవత్సరాలుగా నేరాలకు పాల్పడుతూ జిల్లా ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. అంతేకా కుండా ఒకసారి పీడీ యాక్ట్ (PD ACT) ను కూడా ప్రయోగించడం జరిగింది. ఇతను చాలాసార్లు జైలుకు వెళ్లినప్పటికీ ఇతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రావడం లేదు. ఇతని వల్ల జిల్లాలో శాంతిభద్రతల సమస్య ఏర్పడుతుంది. ఇందుకుగాను నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కి ఉన్న అధికారాల మేరకు »»Under Section 26(1)(a) Hyderabad City Police Act-1348 Fasli “ చట్టం ప్రకారం శాంతి భద్రతల పరిరక్షణ కోరకు, రానున్న ఎలక్షన్ దృష్ట్యా అట్టి రౌడీషీటర్ ను ఒక సంవత్సరం పాటు నిజామాబాద్ జిల్లా నుండి నగర బహిష్కరణ చేసినారు.

## జంగంపల్లి లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు

సూర్య- బిక్కనూర్



మండలంలోని జంగంపల్లి గ్రామంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గ్రామ యువజన సంఘం నాయకులు, అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాణి వాసు యాదవ్, ఉప సర్పంచ్ సూర్య ప్రకాష్, నాయకులు అత్తిలి శ్రీనివాస్, మీసాల ప్రవీణ్ గౌడ్, అత్తిలి తిరుమలేష్, పుల్లూరి శివలింగం, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు

## దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన మహనీయుడు వివేకానంద

-జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్



సూర్య- బిక్కనూర్
భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రప చానికి చాటి చెప్పిన మహనీయుడు శ్రీస్వామి వివేకానందుడని, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. సోమ వారం జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్య క్రమంలో డిసిసిబి మాజీ అధ్యక్షు లు ఎడ్ల రాజా రెడ్డి,విడిసి అధ్యక్షులు మద్ది సూర్యకాంత్ రెడ్డి, గ్రామ సర్ప ంచ్ చేపూరి రాణి రాజు, ఉపసర్పంచ్ వినోద్ గౌడ్,విడిసి మాజీ అధ్యక్షుడు తక్కల నర్సారెడ్డి, బిజెపి జిల్లా కార్య వర్గ సభ్యుడు రెడ్డిగారి నరేందర్ రెడ్డి, బిఎంఎస్ రాష్ట్ర నాయకులు సందు గారి రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు విడిసి పాలకవర్గ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో 5కే రన్

సూర్య- బిక్కనూర్




మండలంలోని బస్వాపూర్ గ్రామంలో రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో వారి స్నేహితుడు పోచమైన యశ్వంత్ జ్ఞాపకార్థం సోమవారం రన్ ఫర్ హెల్త్ రన్ ఫర్ ఫ్యూచర్ అనే నినాదంతో 5కే రన్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ తుడుం పద్మ స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా రన్నింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్ర మంలో బిక్కనూర్ రెండవ ఎస్సై నరేందర్, ఉప సర్పంచ్ కార్తిక్ రెడ్డి, అడ్వకేట్ దేవరాజ్, వార్డు సభ్యుడు ఉదయ్ శర్మ, యూత్ సభ్యులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం



సూర్య- బిక్కనూర్
మండలంలోని బాగిర్తి పల్లి గ్రామంలో సోమవా రం మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం నేత్రపర్వంగా కొనసాగింది. గ్రామ ముదిరాజ్ సంఘ సభ్యులు, గౌడ సంఘ సభ్యులు సంయు క్తంగా కళ్యాణ వేడుకలను నిర్వహించారు. ఉత్స వమూర్తులను డప్పు చప్పుల మధ్య ఊరేగింపుగా ఆలయానికి తీసుకువెళ్లి కళ్యాణాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గంగ య్యగారి నర్సింలు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సంద ర్భంగా సంఘ సభ్యులు భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## న్యాయవాది పరిషత్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి



సూర్య కామారెడ్డి టౌన్
స్వామి వివేకానంద 150వ జయంతిని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా న్యాయవాది పరిషత్ ఆధ్వర్యంలో మున్సిపల్ వద్ద గల వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం న్యాయవాది పరిషత్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను న్యాయవాది పరిషత్ అధ్యక్షులు బి. దామోదర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనలు యువతకు మార్గదర్శకమని, ఆయన చూపిన ఆదర్శ మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ శర్మ, బార్ అసోసియేషన్ కార్యదర్శి సురేందర్ రెడ్డి, సీనియర్ న్యాయవాది అమృతరావు, న్యాయవాది పరిషత్ సభ్యులు, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి



సూర్య బాల్కొండ / ముప్కాల్
ముప్కాల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉన్న వివేకానంద విగ్రహానికి సోమవారం నాడు 163వ జయంతి వేడుకను ముప్కాల్ గ్రామస్తులు,యువకులు, పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం మిఠాయి పంచుకొని శు భాకాంక్షలు తెలుపుకున్నారు. దేశానికి దేశంలో ఉన్న యువకులకు ఆయన స్ఫూర్తి ప్రదాత అని ఎస్సై కిరణ్ పాల్ అన్నారు. ఈ సందర్భంగా వివేకా నదుని పాటను వేంపల్లి ప్రతాప్ పాడి వినిపించారు. అనంతరం ఉపసర్ప ంచ్ చిన్నయ్య ఆధ్వర్యం లో వివేకానందుని స్మరించుకోవడం జరిగింది. తర్వాత నాయక సంతోష్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమం జరిగిం ది.అందరిని ఈ కార్య క్రమం లో ఉప సర్పంచ్ చిన్నయ్య,గోపిరాం, నాయ కుడు సంతోష్ ,క్రాంతి,దాసరి నరేష్, షబీర్, శ్రీధర్, మోహన్ దినేష్, కార్తీక్ పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం లాంటిది సీఎం రిలీఫ్ ఫండ్

సూర్య- బిక్కనూర్



నిరుపేదలకు వరం లాంటిది ముఖ్యమంత్రి సహాయనిధి పథకమని, బిక్కనూర్ ఉప సర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి చెప్పారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన ఇద్దరూ లబ్ధిదారులకు మంజూరైన 55 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు తాటిపాముల లింబాద్రి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అందె దయాకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, నీల ఆంజనేయులు, విజయ్ గౌడ్, కోటాను స్వామి, మద్దూరి రవి, డప్పు రవి, వార్డు సభ్యురాలు సుజాత, లబ్ధిదారులు ఉన్నారు

## మురుగునీటి కాలువల పూడిక తీత పనులు ప్రారంభం



సూర్య రాజంపేట
రాజంపేట గ్రామంలో సోమవారం ఎస్సీ కాలనీలో మురుగునీటి కాలువల పూడిక తీత పనులను గ్రామ సర్పంచ్ పర్యవేక్షిస్తూ నిర్వహించారు. కాలనీలో మురుగు నీరు నిల్వకుండా, పారిశుధ్యం మెరుగుపడేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ తెలిపారు. పూడిక తీత పనుల వల్ల దోమల బెడద తగ్గడంతో పాటు ఆరోగ్య సమస్యలు నివారించవచ్చని పేర్కొన్నారు. గ్రామంలో అన్ని కాలనీల్లో దశలవారీగా పారిశుద్ధ్య పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పంచాయతీ పాలకవర్గ సభ్యులకు సన్మానం

సూర్య వేల్పూర్



మండల కేంద్రంలో ఇటీవల గెలుపొందిన పంచాయతీ పాలకవర్గ సభ్యులను సోమ వారం గ్రామ కమిటీ సభ్యులు సన్మానించారు. సర్ప ంచ్ మొండి అశోక్, వార్డు సభ్యులను శాలుతతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో గ్రామ కమిటీ అధ్యక్షుడు రమేష్,సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులందరూ విధిగా హాజరు కావాలి

## - స్పష్టం చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి - గైర్హాజర్ అయిన వారికి మెమోలు జారీ చేయాలని ఆదేశం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. సోమవారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావిలతో కలిసి కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. 84 వినతులు అందగా, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు. అయితే ప్రజావాణి కార్యక్రమానికి పలు శాఖల అధికారులు గైర్హాజర్ అయ్యారు. దీనిని గమనించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి, ప్రజావాణి వినతుల స్వీకరణ పూర్తయిన అనంతరం ఒక్కో శాఖ వారీగా అధికారుల హాజరు జాబితాను పరిశీలించారు. ముందస్తు సమాచారం అందించకుండా పలు శాఖల అధికారులు ప్రజావాణికి గైర్హాజరు కావడం పట్ల



కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. సదరు అధికారులకు షోకాజ్ మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. ఇది మొదటి తప్పుగా భావించి, మెమోలతోనే సరిపెడుతున్నామని, ఇక నుండి గైర్హాజర్ అయ్యే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తెరిగి జిల్లా అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని అన్నారు. అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. కాగా, సాధారణ సమయాల్లోనూ అధికారులు తమతమ కార్యస్థానాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా విద్యా, వైద్య రంగాలకు చెందిన అధికారులు, సిబ్బంది సమయపాలనను పాటిస్తూ, సేవాభావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ఇటీవలే తాను ఆర్మూర్ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన సమయంలో పలువురు విధుల్లో లేని విషయం గమనించడం జరిగిందన్నారు. ఈ తరహా నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, విధుల పట్ల అలసత్వం వహించే వారిపై చర్యలు తప్పవని కలెక్టర్ తేల్చి చెప్పారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ఆయా కార్యాలయాల పనితీరును, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల అమలును నిశితంగా పర్యవేక్షించాలని, ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలని ఆదేశించారు. ఆసుపత్రులలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలి

## - తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్ -కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**సూర్య కామారెడ్డి టౌన్**

రైతు భరోసాని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి కలెక్టర్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది కార్యక్రమం లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మోతీ రామ్ నాయక్ జిల్లా అధ్యక్షులు దొడ్లేమోహన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి దశరథ్ వారు మాట్లాడుతూ రైతు భరోసా డిసెంబర్ నెలలోనే




విడుదల కావాల్సింది ఉండే కానీ జనవరి పూర్తి వరకు కాలయాపన చేస్తా ఉన్నారు రైతులు అధిక వడ్డీతో అప్పులు తెచ్చుకొని అనేకవస్తాలు పడతా ఉన్నారు కానీ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సంక్రాంతి రెండు రోజులు ముందే రైతుబరసన విడుదల చేయాలని మనస్ఫూర్తిగా రైతులు కోరుతున్నారు లేనిచో జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని దిగుతామని రైతు సంఘం కమిటీ ప్రభుత్వాన్ని హెచ్చరించింది ఈ కార్యక్రమంలో మధుసూదన్ గణేష్, నన్యా నాయక్, దేవి సింగ్ నరాన్ నాయక్, బాల వీరయ్య, పోశయ్య, రైతులు పాల్గొన్నారు.

### జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని

## యువతలో రహదారి భద్రతపై అవగాహన

**- రవాణా శాఖ అధికారి**

**సూర్య కామారెడ్డి,జిల్లా ప్రతినిధి**




నేషనల్ యూత్ డేను పురస్కరించుకొని నిర్వహించిన క్రికెట్ పోటీలలో విజేతలుగా నిలిచిన యువతకు రవాణా శాఖ అధికారులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యువతలో రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి సోమవారం రోజున యువకులకు కీలక సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సహాయక మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్ ఇర్షాద్ మాట్లాడుతూ, యువత రహదారి భద్రతకు మార్గదర్శకులుగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనంపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రాణాపాయాలు ఏర్పడతాయని హెచ్చరించారు. రహదారి నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని యువతను ఉద్దేశించి వివరించారు.ఈ కార్యక్రమంలో సహాయక మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్లు రఫీ, కృష్ణ తేజ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఉద్యమ స్ఫూర్తి, సామాన్యుడి స్వరం,బహుజన బంధుక్ అలిశెట్టి ప్రభాకర్ జయంతి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



సోమవారం రోజు కామారెడ్డి జిల్లా కేంద్రం లోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద ఉదయం 10.30 గంటలకు వారికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీ శ్రీ కంటే గొప్ప కవితలు సామాన్యుల భాషలో అద్భుతమైన భావంతో, సామాన్యుడి స్వరం వినిపించి ప్రజలను చైతన్యం చేసినటువంటి బహుజన బంధు అలిశెట్టి ప్రభాకర్ కు రావలసిన గుర్తింపు రాలేదని ప్రభాకర్ పై కుట్రలు చేసి ఆ కాలంలోని దొరలు పెత్తందారులు కలిసి ఆయన చరిత్రను తొక్కి పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమం లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాముని సుదర్శన్,కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు శ్రావణ్ కుమార్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ రాజేందర్, కామారెడ్డి టౌన్ కార్యదర్శి దినేష్, జిల్లా యూత్ కార్యదర్శి మహేష్ బాబు, కామారెడ్డి 35 వార్డు ఇన్చార్జ్ అనిల్, బీసీ నాయకులు సంఘ గౌడ్, పెంటయ్య, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా స్వామి వివేకానంద "జయంతి"

**సూర్య కామారెడ్డి టౌన్**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని 'జాతీయ యువజన దినోత్సవం' మరియు 'యువజన ఉత్సవం' సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు వివేకాన ందుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు వివేకానందుని స్ఫూర్తి వివరిస్తూ.. 'లేవండి, మేల్కొ నండి, గమ్యం చేరే వరకు విశ్రమించకండి' అన్న వివేకానందుని పిలుపు నేటి యువతకు దిక్సూచి అని కొనియాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.సీనియర్ అధ్యాపకులు డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, ఫిజిక్స్ కే.శ్రీనివాస్ మాట్లాడుతూ వివేకానందుని చికాగో ప్రసంగం భారతీయ సంస్కృతిని ప్రపంచానికి ఎలా పరిచయం చేసిందో వివరించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, మానసిక మరియు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తిరుమల మల్సూర్, హరీష్,నవీన్ కుమార్, శివప్రదీప్, విజయ్ పాల్గొన్నారు.

## గృహ జ్యోతి పత్రాలు లబ్ధిదారులకు అందజేత

**సూర్య బాల్కొండ**




బాల్కొండ మండల కేంద్రంలో గృహ జ్యోతి పత్రాలను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది బాల్కొండ పట్టణానికి 2 800 గృహ జ్యోతి పత్రాలు రావడం జరిగింది ఈ కార్యక్రమంలో బాల్కొండ పట్టణ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్ మైనార్టీ అధ్యక్షులు జావిద్ నాయకులు యూనిస్ వహాబ్ మజార్ రియాజ్ అన్వర్ సల్లావుద్దీన్ షోయబ్ పిప్పిర అశోక్ బాల్కొండ ఉపసర్పంచ్ గాండ్ల రాజేందర్ బాల్కొండ ఏ ఈ కిషన్ మరి విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పచ్చలనడుకూడా గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా చెట్టి ప్రభాకర్ శర్మ లక్ష 14 వేల రూపాయలు, బొడ్డు రాజశేఖర్ లక్ష రూపాయలు, కొల్లే మోహన్ కు 12 వేల రూపాయలు చొప్పున చెక్కులను అందజే అందజేయడం జరిగిందని కిసాన్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ టక్కరి గంగాధర్ తెలిపారు. చెక్కుల మంజూరుకు కృషిచేసిన సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి ముత్యాల సునీల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుడాల మోహన్, గడ్డల నరసయ్య, జండా కాడి లింగేశ్వర్, అమీర్, ఇర్ఫాన్, రవీందర్ ,చిన్న రాజన్న, కృపలు, జిల్లా భూమన్న, పాల్గొన్నారు.

## మహిళలు ఉల్లాస్ కార్యక్రమంలో విద్యను అభ్యసించాలి

**సూర్య వేల్పూర్**



గ్రామస్థాయిలో మహిళలందరూ విద్యనభ్యసించాలని దీనికోసం ఉల్లాస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దీనిలో మహిళలు విద్యను అభ్యసించినట్లయితే ప్రయోజనం చేకూరుతుందని ఏపీఎం బత్తుల మాణిక్యం తెలిపారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మరియు విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో నిరక్షరాస్యులైన మహిళలు విద్యను అభ్యసించాలని ఉద్దేశంతో ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. స్థానిక వేల్పూర్ మండల కేంద్రంలోని ప్రియదర్శిని గ్రామ సంఘం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. ప్రతి మహిళ రుణాలను పొంది ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు చేయాలని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసి వెన్న మురళి, అధ్యక్షురాలు ప్రియాంక, వివో ఏ మానస, సంఘాల ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం ప్రజల్లో అవగాహన పెంపొందించాలి

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**



రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటిస్తూ, ప్రమాదాల బారిన పడకుండా స్వీయ జాగ్రత్తలు పాటించేలా చూడాలన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన అధికారులకు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన పలు వీడియోలను ప్రదర్శిస్తూ, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర్ రావు అవగాహన కల్పించారు. జిల్లాలో 2024 సంవత్సరంలో 856 ప్రమాదాలు చోటుచేసుకుని 351 మంది మృతి చెందగా, 2025 నవంబర్ మాసాంతానికి 815 రోడ్డు దుర్ఘటనల్లో 280 మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ముఖ్యంగా అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల బారిన పడుతున్నారని, ఎక్కువగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో, సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ నెలాఖరు వరకు కొనసాగనున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. అతివేగం, తాగి వాహనాలు నడపడం, సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను తెలియజేస్తూ విద్యార్థులకు, వాహన డ్రైవర్లకు, ప్రజలకు అవగాహన పెంపొందేలా విరివిగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలలో విద్యార్థులకు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల తీవ్రతను నిలువరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, తద్వారా ఎన్నో విలువైన నిండు ప్రాణాలను కాపాడగల్గుతామని అన్నారు. అధికారులు అంకితభావంతో కృషి చేస్తూ నిజామాబాద్ ను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, ఎం.వీ.ఐ కిరణ్ కుమార్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# పీడన పై నిప్పురవ్వలు అలిశెట్టి కవితలు

**- తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**





పీడన పై నిప్పురవ్వలు అలిశెట్టి కవిత్వం బీదల గొంతుకగా సామాన్యుని బతుకు చిత్రాన్ని తన కుంచె ద్వారా గీసిన ప్రజా కవి అలిశెట్టి కవితలు సమాజాన్ని చైతన్యం చేశాయని చిన్న చిన్న పదాల ద్వారా ఎంతో గొప్ప భావాన్ని చెప్పి తెలుగు సాహిత్య చరిత్రలో అలిశెట్టి ఆదర్శ కవి గా నిలిచారని సమాజం లోని అన్యాయాలను తన కలం ద్వారా ఖండించారని తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ అన్నారు.జనవరి 12 సోమవారం ప్రజా కవి అలిశెట్టి ప్రభాకర్ జయంతి కార్యక్రమాన్ని కామారెడ్డి లోని విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘ భవనం లో ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భం గా తెరవే జిల్లా అధ్యక్షులుగఫూర్ శిక్షక్ మాట్లాడుతూబీద అణగారిన వర్గాల ఉన్నతి కి అలిశెట్టి తన అక్షరాలను ఎక్కు పెట్టాడని తన కవితలు ఎంతో ప్రజాదరణ పొందాయని అలిశెట్టి సాహిత్యం ప్రజా సాహిత్యం గా ప్రజల మనస్సుల్లో నిండిందన్నారు.తాను రచించిన ఎర్ర పావురాలు మంటల జెండాలు చురకలు రక్త రేఖ ఎన్నికల ఎండమావి సంక్షోభగీతం సిటీ లైఫ్ మరణం నా చివరి చరణం కాదు లాంటి రచనలు యువకులను ఆలోచింపజేశాయని సామాన్యుని బతుకు చిత్రాన్ని ఆవిష్కరించిన మేటికవి అలిశెట్టి ప్రభాకర్ జగిత్యాల జైత్రయాత్రతో ప్రభావితమై కవితలను రాశాడని బీదవాడిగా పుట్టి బీద వారి కోసం తన అక్షరాలను ఉపయోగించి బీదరికంలోనే కన్నుమూసినప్రజా కవి అలిశెట్టి అందరి మనసుల్లో నిలిచారని అలిశెట్టి ప్రభాకర్ జీవితం ఎన్నో ఒడిదొడుకులతో కష్టాలతో నిండి ఉండేదని అయినప్పటికీ తన కలాన్ని వదలకుండా బలహీనుల పక్షాన తన కలాన్ని నడిపించిన ధైర్యశాలి అలిశెట్టి ప్రభాకర్ అని అన్నారు. తెరవే ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కవి సమ్మేళనం నిర్వహించారు ఈ కవి సమ్మేళనంలో పలువురు కవులు అలిశెట్టి ప్రభాకర్ ను కీర్తిస్తూ కవితలను వినిపించారు పాటలు పాడారు ఈ కార్యక్రమంలో తెరవే జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి మోహన్ రాజ్. ఎన్నిల ముచ్చట్లు సమన్వయకర్త ఎనిశెట్టి గంగా ప్రసాద్ తెరవే జిల్లా ఉపాధ్యక్షులు వైద్య శేషారావు ఫణి కుమార్ చంద్రశేఖర్ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ వెంకటి బోడ లక్ష్మీపతి లింగారెడ్డి విఠల్ రెడ్డి వీరయ్య సాయ గౌడ్ రాజమల్లయ్య యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద

**-బిజెపి మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి**

**సూర్య,లింగంపేట్**



భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని బిజెపి మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ అన్నారు.సోమవారం ఆయన లింగంపేట్ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ భారతదేశంలో యువత యొక్క సామర్థ్యం యువకుల నిశ్చితత్వాన్ని ప్రపంచ దేశాలకు చాటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచాడన్నారు. లేవండి మేలుకొనండి గమ్యం చేరే వరకు నిద్రపోకండి అని భారతదేశ యువతకు దశ దిశ చేసి వారికి చైతన్యపరుడుగా మార్పును తీసుకు వచ్చినటువంటి వ్యక్తి స్వామి వివేకానంద అన్నారు.అందుకే ఆయన జయంతి ఈరోజు మనం యువజన దినోత్సవం గా జరుపుకుంటున్నామని కొనియాడారు.యువత ఆయన చరిత పుస్తకాలను చదివి మార్గాన్ని నిర్దేశం చేసుకొని జీవితాల్లో వెలుగులు నింపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్ల రామచంద్ర చారి, పట్టణ అధ్యక్షులు నరేష్ భగవాన్,సీనియర్ నాయకులు బెజవాడ నరహరి,వడ్ల వెంకటేశం, వడ్ల ఎల్లేషం,శివయ్య గారి నవీన్ కుమార్,ఆర్మీ శంకర్,తల్వార్ సాయిలు, బొల్లు గణేష్,కొత్త సంతోష్ కుమార్,గుండా ప్రభాకర్,చిరంజీవి పాల్గొన్నారు.

# వివేకానందుడు యువతకు ఆదర్శం

**- యూత్ అధ్యక్షులు రాకేష్**

**సూర్య-నవీపేట్**



స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను మండల కేంద్రంతో పాటు యంచ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివేకానంద యూత్ అధ్యక్షులు రాకేష్ మాట్లాడుతూ. ముందుగా మండల ప్రజలకు స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యువశక్తి అనేది అను శక్తి కంటే బలమైనదని యువజన చైతన్యమే లక్ష్యంగా యువత యొక్క భాగస్వామ్యాన్ని దేశాభివృద్ధికి బాటలు వేసేలా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహానుభావుడని, నేటి యువత అతని సూక్తులను ఆదర్శంగా తీసుకొని ప్రపంచం గుర్తించేలా ఎదగాలని అన్నారు.బిజెపి జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ. స్వామి వివేకానంద సర్వమత సమ్మేళనంలో భారతదేశం యొక్క గొప్పతనాన్ని, సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు చాటిన మహోన్నతమైన వ్యక్తి అని గుర్తు చేశారు.100 మంది ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం కలిగిన యువతను నాకిస్తే ఈ దేశం యొక్క భవిష్యత్తును మారుస్తానని ఆయన చెప్పిన మాటలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్ రాజ్, మైసా రాధా, బందెల ఆనంద్, వెంకట్, సాయితేజ, నవీన్, చిన్ను గౌడ్, గౌతమ్, ప్రణయ్, మేక రామకృష్ణ, బాదావత్ గణేష్, మల్లేష్ యాదవ్, బునాది ప్రవీణ్, బునాది నవీన్, ప్రేమ్ సింగ్, వీరు నాయక్, వెంకటేష్, చరణ్ రెడ్డి, సాయినాథ్, ప్రవీణ్ రాజ్ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




తెలంగాణ యువజన సర్వీసుల శాఖ ఆదేశాలతో కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్ అనుమతితో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున కామారెడ్డి పట్టణంలో గల మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్నటు వంటి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ ఈరాలాల్, అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, ఆర్ శ్రీనివాస్, పేటా టి ఎస్ జనరల్ సెక్రెటరీ మధుసూదన్ రెడ్డి, నాగరాజు, నరేష్, నవీన్ కుమార్,అనిల్ , సిపిఎస్ అధ్యక్షులు ఎల్లారెడ్డి యువకులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా యువజన క్రీడల శాఖ కామారెడ్డి అధికారి వెంకటేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కంపెనీ నిర్మాణ పనులు తక్షణమే ఆపేయ్యాలి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో నూతనంగా నిర్మించ తలపెట్టిన ఫ్యూజాన్ హెల్త్ కేర్ కెమికల్ ఫార్మా కంపెనీ నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించినట్లు బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యుడు కర్రోళ్ల రాజు, నాయకుడు గంగల్ల రవీందర్ చెప్పారు. ఈనెల 7వ తేదీన కంపెనీ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టగా మండలంలోని 18 గ్రామ పంచాయతీల పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయవద్దని తీర్మానం చేసిన, కంపెనీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వెంటనే నిర్మాణ పనులను నిలిపివేయాలని ఫిర్యాదు చేసినట్లు వారు చెప్పారు.

## వాసవి క్లబ్ కు బెస్ట్ మోటివేటర్ అవార్డు

**సూర్య బీబీపేట్**




వాసవి క్లబ్ వారు కామారెడ్డి లక్ష్మీదేవి గార్డెన్స్ లో జరిగిన కామారెడ్డి రక్తదాతల సమూహ 19వ వార్షిక సమావేశంలో వాసవి క్లబ్ బీబీపేటకు రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు గాను బెస్ట్ మోటివేటర్ అవార్డు రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ అహ్మద్ మరియు ప్రధాన కార్యదర్శి నీల బాలచంద్రశేఖర్, ×ఖీ రాష్ట్రీయ అధ్యక్షుడు మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పాల శ్రీనివాస్ చేతుల మీదుగా బీబీపేట వాసవి అధ్యక్షులు మురికి శ్రీనివాస్, కార్యదర్శి రెడ్డిశెట్టి శ్రీనివాస్, జోన్ చైర్మన్ తోడుపునూరి నాగభూషణం, మాజీ రీజన్ చైర్మన్ తాటిపల్లి రమేష్, అర్వపల్లి రమేష్, బాశెట్టి వెంకటేశం పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలి

**- ఇంచార్జ్ తహసిల్దార్ కి వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండలంలోని తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటైన అక్కంపల్లి గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ సోమవారం గ్రామ సర్పంచ్ వెంక గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఇంచార్జ్ తహసిల్దార్ రాజేశ్వర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కంపల్లి గ్రామ పరిధిలో గల సర్వేనెంబర్ 95/1 లో గల ప్రభుత్వ భూమిని అక్కంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని గ్రామస్తులందరూ ఏకతాటిగా కోరుతున్నామన్నారు. కాబట్టి రెవెన్యూ అధికారులు స్పందించి, గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం సర్వేనెంబర్ 95/1లో గల ప్రభుత్వ స్థలాన్ని అక్కంపల్లి గ్రామ పంచాయతీ కోసం కేటాయించాలని కోరుతూ వినతిపత్రం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంక గౌడ్, గ్రామస్తులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం చేతల ప్రభుత్వం కాదు

- రెండున్నర ఏళ్లలో సీడీపీ నిధులు శూన్యం- హామీలు నెరవేర్చకుండా కార్పొరేషన్ ఎన్నికల్లో ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారు

- హిందూ దేవుళ్ళ జోలికి వస్తె సహించేది లేదు- మీడియా సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రెండున్నర ఏళ్లలో సీడీపీ నిధులు శూన్యం, కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం చేతల ప్రభుత్వం కాదని, హామీలు నెరవేర్చకుండా కార్పొరేషన్ ఎన్నికల్లో ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఎద్దేవా చేశారు. సోమవారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశం కోసం ధర్మం కోసం పని చేస్తున్న ఏకైక పార్టీ బిజెపి అన్నారు. నిజమైన సెక్యులర్ పార్టీ బీజేపీ మాత్రమేనని, కులాలు, మతాలు మరియు రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న పార్టీ బిజెపి మాత్రమే అని అన్నారు. ఓడిన కాంగ్రెస్ అభ్యర్థికి పది కోట్లు కేటాయించారు. ఇప్పటివరకు ఆ నిధులు ఎక్కడ ఖర్చు చేశారో తెలుపాలన్నారు. అర్బన్ ను 500 కోట్లతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ చెప్పడం పచ్చి అబద్ధం అన్నారు.రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కేంద్ర ప్రభుత్వ పథకాలు కాపీ కొడుతున్నారన్నారు. దేశంలో జబ్బా ఫండ్ ఇవ్వని రాష్ట్రం ఏది లేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రం మాత్రమే ఇలా వ్యవహరిస్తుంది అని అన్నారు.




ఫండ్ లేకుండా గ్రామాలకు ఎలా వెళ్లాలని 26 నెలలుగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా అడగడం విడ్డూర మన్నారు. అర్బన్ లో ముఖ్యమైన అంశాల మీద ఫోకస్ పెట్టి, సమస్యలపై సిఎంకు, మంత్రులకు ఇప్పటివరకు అనేక ఉత్తరాలు రాశారని ఒక్కదానికి కూడా సమాధానం లేదన్నారు. టిఆర్ఎస్ పదేళ్లలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడంలో విఫలమయ్యిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గానికి 3500 ఇండ్లు అని చెప్పి సగం కూడా సాంక్షన్ చేయలేదన్నారు. నిజామాబాద్ బస్టాండ్, ప్రభుత్వాసుపత్రి, కళాభారతి గురించి ఉత్తరాలు రాసిన అటు సీఎం కానీ ఇటు పిసిసి కానీ పట్టించుకోక పోవడం దౌర్భాగ్యం అన్నారు. రేవంత్ రెడ్డి గద్దె కోసం కేవలం హిందూ దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి తర్వాత విమర్శించడం ముమ్మాటికి తగదన్నారు. మహేష్ కుమార్ గౌడ్ రాముడు గురించి మాట్లాడటం మానుకోవాలని హెచ్చరిస్తూ ఆ రాముడి ఆశీర్వాదంతోనే ప్రపంచంలో అత్యధిక మెంబర్షిప్ మరియు దేశంలో 21 రాష్ట్రాలలో అధికారంలో ఉందన్నారు. ఏమీ చేయని మీకు రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టడం ఖాయమన్నారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో కార్పొరేషన్ పై బిజెపి జెండా ఎగరవేయడం ఖాయం అన్నారు. నిజామాబాద్ బరాబర్ ఇందూరేనని, కార్పొరేషన్ గెలుచుకోగానే పేరును మార్చే ప్రతిపాదనను ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. హిందూ దేవతలు అలుకగా దొరికారా. హిందూ దేవుళ్ళ జోలికి వస్తె ఊరుకునేది లేదని హెచ్చరించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ,పోతంకర్ లక్ష్మి నారాయణ,బీజేపీ జిల్లా కార్యదర్శి జోతి, బీజేపీ నాయకులు న్యాలం రాజు,ప్రమోద్, ప్రభాకర్, తారక్ వేణు, ఇప్పకాయల కిషోర్, బట్టు రాఘవేందర్, మల్లేష్ యాదవ్, పుట్ట వీరేందర్, హరీష్ రెడ్డి, కార్తీక్, మధు,భాస్కర్, విజయ్, వినోద్, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## "లేచిపోండి -- మేల్కొండి - లక్ష్య సాధన వరకు ఆగకండి" అనే ఆయన సందేశం నేటికీ యువతకు స్ఫూర్తిదాయకం

- అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఇందూరు నగరంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్వామి వివేకానంద విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నగరంలోని 28వ డివిజన్ గాజులపేట్‌లోని స్వామి వివేకానంద విగ్రహానికి, అలాగే 10వ డివిజన్ నాగారం లోని స్వామి వివేకానంద విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి శ్రద్ధాభక్తులతో స్మరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్వామి వివేకానంద భారత జాతికి ఆత్మగౌరవాన్ని, యువతకు ఆత్మవిశ్వాసాన్ని అందించిన మహా యోగి, తత్త్వవేత్త అని కొనియాడారు. భారతదేశ సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను ప్రపంచానికి



చాటిచెప్పిన గొప్ప మహానీయుడిగా ఆయనను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. యువతను జాతి నిర్మాణానికి సిద్ధం చేయడమే స్వామి వివేకానంద జీవిత లక్ష్యమని ఎమ్మెల్యే గుర్తుచేశారు."లేచిపోండి - మేల్కొండి - లక్ష్య సాధన వరకు ఆగకండి" అనే ఆయన సందేశం నేటికీ యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోం దని, ఆ మాటలను ఆచరణలో పెట్టినప్పుడే వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా సమాజం కూడా ముందుకు సాగుతుందని తెలిపారు. విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సేవాభావం యువతలో పెంపొందితేనే బలమైన భారతదేశం నిర్మాణం సాధ్యమని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, విజ్ఞానం, నైపుణ్యాలు పెంపొందించుకుంటూ సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక 28 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఇల్లేందుల మమతా, ప్రభాకర్ బీజేపీ నాయకులు నాగరాజు, మఠం పవన్, నారాయణ యాదవ్, పుట్ట వీరేందర్, గట్ల గంగాధర్,, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వివేకానందకు నివాళులు అర్పించారు.

## ఘనంగా ముగ్గుల పోటీలు

**సూర్య- నవీపేట్**




జాతీయ యువజన దినోత్సవం, సంక్రాంత్రి పండగను పురస్కరించుకొని వినాయక యూత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను స్థానిక సర్పంచ్ కేవల్వి రేఖ, ఉప సర్పంచ్ నవీన్ రాజ్ ప్రారంభించగా మండల కేంద్రంలో గల మహిళలు ఉత్సాహంగా పాల్గొని తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టేలా రంగురంగుల రంగవల్లులను తీర్చిదిద్దారు. గొబ్బెమ్మలు, హరిదాసులు, రథం ముగ్గులతో చూపరులను విశేషంగా ఆకట్టుకున్నారు. విజేతలుగా నిలిచిన తేజశ్రీ కి మొదటి బహుమతిగా పట్టుచీర, తేజిత కు రెండవ బహుమతిగా గ్రైండింగ్ మిక్సి, అలేఖ్య కు మూడవ బహుమతిగా ప్రెషర్ కుక్కర్ ను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేఖ మాట్లాడుతూ. ఇటువంటి పోటీలు మహిళలలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే కాకుండా మన సాంప్రదాయాలను రాబోయే తరాలకు అందించినవారం అవుతామని పేర్కొన్నారు. జాతీయ యువజన దినోత్సవం, సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించిన వివేకానంద యూత్ సభ్యులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజేందర్ కుమార్ గౌడ్, యూత్ అధ్యక్షులు పట్లే రాజు, సభ్యులు మైపాల్, భార్గవ్, సునీల్, విజయ్, ఉదయ్, సూరిబాబు, భూమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి లో 35 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్

**సూర్య ఇందూర్**



నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిఀంచడం జరిగింది. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేయడ మైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరి ంచి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కా రానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్. తెలియజేశా రు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

## పాలకవర్గాన్ని సన్మానించిన మహిళలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని అమీనాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గుండెం సౌందర్య నవీన్ ఉప సర్పంచ్ పాకాల స్వామి గౌడ్ మరియు మహిళా వార్డు మెంబర్లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిసి మార్వాడి రాధా గ్రామ సంఘం అధ్యక్షురాలు బొమ్మ గౌతమి ,కార్యదర్శి తోకల జానకి, కోశాధికారి గంగజమున, వివోఏ రిషిత, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ లో 108 అంబులెన్స్ సేవలపై జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ ,కో కార్డినేటర్ స్వరాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు. అంబులెన్స్ లో అత్యవసర వైద్య పరికరాలు, వాటి పనితీరు, మందుల నాణ్యత రికార్డుల ను మరియు వాహన శుభ్రతను పరిశీలించి,సిబ్బందిని సేవల వివరా లను అడిగి తెలుసుకున్నారు. అంబు లెన్స్ సిబ్బందిని అన్ని వేళలా అప్ర మత్తంగా ఉండాలని ఆదేశించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు 108 సేవలను వినియో గించుకోవాలని సూచించారు.ఈ తనిఖీలో ఈఏంటి త్రిషాల,పైలట్ తిరుపతి పాల్గొన్నారు.

## బీజేపీ లో చేరికలు

**సూర్య,భీమ్‌గల్**



ప్రధాని శ్రీ నరేంద్ర మోది పాలనకు ఆకర్షితులై పట్టణానికి చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ ల నుండి బీజేపీ లో చేరారు. బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పట్టణ కేంద్రానికి చెందిన 4, 5, 10 వ వార్డులకు చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ల నుంచి శ్రీనివాస్, గోవర్ధన్, సురేష్, లింబాద్రి,గంగాధర్, అశోక్, రూపేష్, సంపత్, సాయి తేజ, వెంకటేష్, శివ, దత్తు, సునీల్, జితేందర్, రాకేష్,సేవ గంగాధర్, చిట్టి గౌడ్, దత్తాద్రి తదితరులు పలువురు పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనికరం మధు పట్టణ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.


## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి రెండు రోజుల జైలుశిక్ష

**సూర్య- బిక్కనూర్**

మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులో ముగ్గురికి రెండు రోజుల జైలు శిక్షతోపాటు రెండువేల రూపాయల చొప్పున జరిమానా విధించడం జరిగిందని, ఎస్సై ఆంజనేయులు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టగా కామారెడ్డికి చెందిన రాము, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అరవింద్ కుమార్, రాజస్థాన్ కు చెందిన కుందాన్ సింగ్ లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడగా జిల్లా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపచాగా వారికి మెజిస్ట్రేట్ చంద్రశేఖర్ జైలు శిక్షతో పాటు జరిమానా విధించడం జరిగిందని ఎస్సై చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు.

## కార్యాలయం ముందు రిలేనిరహారదీక్ష

**సూర్య,భీమ్‌గల్**



పట్టణంలోని 10వ వార్డులో అక్రమంగా రోడ్డును ఆక్రమించి గోడ కట్టిన వివాదంపై మున్సి పల్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షకు కూర్చున్నారు. కాలనీకి సంబంధించిన వ్యక్తి ప్లాట్ లోకి వెళ్లేదారిని మూసివేసి కాలనీకి చెందిన ఇజ్రాయెల్ అనే వ్యక్తి గోడను నిర్మించడం జరిగిందన్నారు. గోడను తొలగించి న్యాయం చేయాలని రెండేండ్లుగా అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ రిలే నిరాహార దీక్షకు బాధిత కుటుంబ సభ్యులు కూర్చున్నారు. సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సమాయత్తంగా ఉండాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**


**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సమాయత్తం అయి ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి టీ.కే.శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఫోటోతో కూడిన ఓటరు తుది జాబితాను నేడు (సోమవారం) ప్రకటించడం జరిగిందని, ఈ నెల 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన




అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన, పరిష్కారం చేసిన మీదట ఈ నెల 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ప్రచురణ కోసం ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ జారీ చేసే లోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, జిల్లాలోని నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు బోధన్, ఆర్మూర్, భీమ్గల్ మున్సిపాలిటీలలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతోందని తెలిపారు. తుది ఓటరు జాబితా ప్రకటన, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించి, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు




నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, సెక్టోరియల్ అధికారులు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, బోధన్, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్లు జాదవ్ కృష్ణ, పి.శ్రావణి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న ప్రశాంత్ రెడ్డి

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతూ అప్లికేషన్లు పెట్టుకునేవారు ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆత్మగౌరవంతో ఉండాలి అన్న ఉద్దేశంతో నేరుగా ఎమ్మార్వో గారికి వినతిపత్రం పెట్టుకునే కార్యక్రమానికి శ్రీకారం రాష్ట్రప్రభుత్వం తీసుకుంటే వచ్చిన చెక్కులను పంచకుండా బడుగు బలహీనత వర్గాల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు అని అన్నారు. ప్రతి మండల కేంద్రం లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయాల్సిన ప్రశాంత్ రెడ్డి గారు బాల్కొండ నియోజకవర్గంలో ఒకే వేదిక మీద పంపిణీ చేసి ఆ లబ్ధిదారులకు ఇబ్బంది గురిచేస్తున్నారనీ అయినప్పటికీ లబ్ధిదారులు ఆ కార్యక్రమంలో పాల్గొని చెక్కులు తీసుకోవడం జరిగింది అని కొంతమంది వ్యక్తిగత



కారణాలతో రాకుంటే ప్రశాంత్ రెడ్డి గారు వాళ్లకు చెక్కులు ఇవ్వకండి అని ఎమ్మార్వో లను బెదిరించి వారికి ఇవ్వకుండా చేస్తున్నారు అని అన్నారు.ప్రశాంత్ రెడ్డి ఇది కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారు బడుగు బలమైన వర్గాల కోసం ఇంద్రమ్మ గృహాలు మంజూరు ఇచ్చింది ఏ ఒక్క కుటుంబం దగ్గరకు అయినా ఏ ఒక్క లబ్ధిదారుల దగ్గరికి పోయి ఇంటి నిర్మాణాలు పరిశీలించారా మార్కౌట్ ఇచ్చారా ఎందుకు ఇవ్వలేరు అక్కడికి వెళ్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది అన్న ఉద్దేశంతో గత పది సంవత్సరాలు మీరు చేయలేనిది రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది అని నిలదీస్తారు అన్న ఉద్దేశంతో మీరు కేవలం రాజకీయ కోణంలోనే ఆలోచిస్తారు. తప్పుడు ప్రచారం ప్రభుత్వం మీద బురద చాల్లే ప్రయత్నం చేస్తున్నారు. కానీ లబ్ధిదారుల ఇబ్బందిని మీరు ఎక్కడ కూడ గుర్తిస్తాలేరు అని మండి పడ్డారు. ప్రశాంత్ రెడ్డి ఎమ్మెల్యే స్థాయిని దిగజారుస్తూ అహంకారంగా వ్యవహరిస్తూ ఉన్నారని ఈ పద్ధతి మంచిది కాదు మీరు ఒకసారి మనస్ఫూర్తిగా ఆలోచన చేసుకొని ఎవరైతే మిగిలిపోయిన లబ్ధిదారులను వారికి ఎమ్మార్వోలని ఇవ్వాలని విజ్ఞప్తి చెయ్యండి లేకుంటే మిమ్మల్ని ఎక్కడికక్కడ అడ్డుకుంటాం రాష్ట్ర ప్రభుత్వానాకి మా నాయకులకు కూడా విజ్ఞప్తి చేస్తా ఉన్నాం. ఈయన వ్యవహారం రోజు రోజుకు మితిమీరుతుంది ఏదైతే లబ్ధిదారులు ఉన్నారో నేరుగా ఎక్కడికి అక్కడ పంపిణీ చేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని నేను మా ముఖ్యమంత్రి గారికి మా నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ దామోదర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్,నాయకులు నరేందర్, రమణ,మల్లయ్య, జంగన్న,ఆర్మూర్ మోహన్, కిషన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమ్మర్ పల్లి 108 అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డిపిఎం

**సూర్య కమ్మర్ పల్లి**

కమ్మర్ పల్లి108 అంబులెన్స్ నునిజామాబాద్,నిర్మల్,కామారెడ్డి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ నలుగూరి జనార్దన్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్ లో ఉన్న మెడికల్ పరికరాలను పరిశీలించారు. అత్యవసర సమయంలో



నాణ్యమైన వైద్యం అందించాలని సూచిం చారు.మెడికల్ రికార్డులను పరిశీలించి సిబ్బందిని అభినందించారు.సిబ్బంది ఎప్పుడు అప్రమత్తంగా ఉందాలని,వైద్య సిబ్బందితో కలిసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల మందనలు పొందాలని సిబ్బందికి సూచించారు. వాహనాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని,కేఎంపిఎల్ ను మెరుగు పరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఈఎంటి సాగర్,పైలెట్ రమేష్ ఉన్నారు

## మున్సిపల్ ఓటర్ల తుది జాబితా విడుదల

**సూర్య బోధన్**

బోధన్ పట్టణంలో ఓటర్ల తుది జాబితాను ప్రకటించారు. మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ ఓటర్ల ఫొటోలతో కూడిన జాబితాను మున్సిపాలిటీలో సోమవారం విడుదల చేశారు.బోధన్ మున్సి




పాలిటీలో 38 వార్డులకు గాను 69,426 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 35,728 మహిళా ఓటర్లు 33,697 మంది పురుష ఓటర్లు ఉన్నట్లు కమిషనర్ తెలిపారు. అయితే గతంలో విడుదల చేసిన ముసాయిదా జాబితాపై అనేక అభ్యంతరాలు వచ్చాయి. ఓటర్లు వార్డులు దాటిపోయాయి. వీటిపై వివిధ పార్టీల నాయకులు అభ్యంతరాలు సైతం తెలిపారు. మరి ఈ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని ఓటర్ల జాబితాను సవరించారా లేదా తెలియాల్సి ఉంది.

## గృహనిర్మాణ లబ్ధిదారులకు అవగాహన

**సూర్య రాజంపేట**

రాజంపేట మండల కేంద్రంలో రైతు వేదికలు సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గోల్డెన్ రాక్ హౌసింగ్ కన్స్ట్రక్షన్ ప్రతినిధి,



ఇంజనీర్ రాజశేఖర్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రొజెక్టర్, వాయిస్ సాయంతో గృహనిర్మాణ విధానం, నాణ్యత ప్రమాణాలు, నిర్మాణ దశలపై విపులంగా ప్రజెంటేషన్ ఇచ్చారు. లబ్ధిదారులు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ బాలరీస్నా, హౌసింగ్ డిప్యూటీ ఈఈ సుష్మ, ఏఈ మహేష్, వివిధ గ్రామాల సర్పంచులు, గృహనిర్మాణ లబ్ధిదారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

## మహిళా సమైక్య ఆధ్వర్యంలో అమ్మకు అక్షరమాల శిక్షణ

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో భాగంగా ఉల్లాస్ శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని ఏపిఎం రామనారాయణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 28 గ్రామాల అధ్యక్షులు, వాలం టీర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. నిరక్షరాశులకు కనీస అక్షర జ్ఞానం అందించాలని ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. చదువు లేని మహిళలు అక్షర జ్ఞానం పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య సంఘం అధ్యక్షులు పావని, శిక్షకురాలు దుర్గ, సంగీత, అకౌంటెంట్ మహేష్, విఓలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**సూర్య రెంజల్**

మండలంలోని దూపల్లి లో స్వామి వివేకానంద 162 జయంతి వేడుకలను బీజేవైఎం మండల అధ్యక్షుడు అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.భారతదేశ యువతకు స్ఫూర్తినిచ్చే, దేశాభిమానం,



ఆత్మవిశ్వాసం, సేవా భావనలను పెంపొందించే ప్రత్యేకమైన రోజు జాతీయ యువజన దినోత్సవం జరుపుకుంటారు.ఆయన ఆలోచనలు, ఆదర్శాలు యువతకు మార్గదర్శకంగా,సంకల్పం, ధైర్యం, సృజనాత్మకతను పెంపొందించడానికి, సానుకూల ఆలోచనలకు ప్రేరణ కలిగిస్తాయి. ఈ జయంతి వేడుకలలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి అథ్లెటిక్ హరితకు బంజారా సంఘం ఆర్థిక చేయూత

**సూర్య ఇందూరు**



జాతీయ స్థాయిలో జార?ండ్ లో ఈ నెల 24న జరిగే క్రాస్ కంట్రీ 6 కి.మీ.పరుగు పోటీలకు తెలంగాణ నుండి ఎంపికైన కామారెడ్డి జిల్లా గాంధారి మండలం, చిన్నగుజ్జులతండాకు చెందిన బానోత్ హరిత ప్రతిభ గల నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన కారణంగా ఆర్థిక స్థోమత లేక జాతీయ స్థాయిలో పాల్గొనుట లేదని తెలుసుకొని బంజారా సేవ సంఘమ్, బంజారా వాకర్ అసోసియేషన్ నిజామాబాద్ సభ్యులు సోమవారం హరితను అభినందించి,ఆర్థిక సహాయంగా పదివేల రూపాయలు నగదు అందజేశారు.హరిత తల్లి తండ్రులు చాలా సంతోషంగా వ్యక్తం చేశారు.తన ప్రతిభను గుర్తించి ఆర్థిక సహాయాన్ని అందించిన పెద్దలకు హరిత కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.

# పండగ పూట అసాంఘిక కార్య కలా పాలకు పాల్పడితే కఠిన చర్యలు

**-జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర హెచ్చరిక**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

జిల్లాలో సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు పేకాట చైనా మాంజా వంటి అసాంఘికకార్యకలాపాలపై జిల్లా వ్యాప్తంగా కఠినంగాఅణిచివేయడం జరుగుతుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పేర్కొన్నారు. పోలీసు అధికారులందరితో నెలవారీ సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించిన జిల్లా ఎస్పీ పెండింగ్ లో ఉన్న కేసుల గురించి డిఅబశ్రీశ్రీఎస్పి, సిఐ, ఎస్ఐలను అడిగి కేసు ఫైల్స్ ను పరిశీలించడం జరిగినది.గత సంవత్సరం ఆస్తి సంబంధిత నేరాల ఛేదన, రికవరీలో సఫలీకృతం గురించి ఆరా



తీశారు.ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తు చేసి, బాధితులకు అండగా నిలవండని సూచించారు.నేరాల నియంత్రణకు సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలనీ పోలీసు అధికారులు ఆదేశించారు. మంగళవారం నుండిజిల్లావ్యాప్తంగా "అరైవ్ అలైవకార్యక్రమం రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.రోజూ గ్రామాల నుసందర్శించి, రోడ్డుభద్రతపైఅవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ప్రజల భద్రతే ప్రధమకర్తవ్యంపారదర్శక సేవలే పోలీసుల లక్ష్యం గా పని చేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డి, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, డీఎస్పీలు శ్రీనివాసరావు, విట్టల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మదూసుధన్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ మురళి, పీసీఆర్ ఇన్స్పెక్టర్ నరేష్, సీసీయస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

**- AIUKS, AIPKMS సంఘాల డిమాండ్**

**సూర్య ఇందూర్**

మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు, విధివిధానాలను కేంద్ర ప్రభుత్వం మార్చడాన్ని నిరసిస్తూ ఏఐపీకేఎంఎస్, ఏఐయుకేఎస్ సంఘాల ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవన్ కోటగల్లిలో సదస్సు నిర్వహించడం జరిగింది. ముందుగా రైతుకూలీ సంఘం నాయకులు అమరుడు శావులం సాయిలు చిత్రపటానికి పూలమాలతో నివాళి అర్పించడం జరిగింది.అనంతరం జరిగిన సదస్సుకు ముఖ్య వక్తలుగా వచ్చిన సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ అర్బన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.గంగాధర్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని




మార్చి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్ (వీజీజీ రామ్ జీ) బిల్లు తీసుకురావడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ పథకం నుంచి గాంధీ పేరును తొలగించాలనే ఉద్దేశంతో పాటు, ఈ పథకం నుండి శాశ్వతంగా కేంద్ర ప్రభుత్వం తప్పుకోవాలని కుట్ర చేస్తుందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా దేశంలో పేదరికం కొద్ది మేరకు తగ్గడంతో పాటు, ఆత్మహత్యలు కూడా తగ్గాయన్నారు. పేదల పట్ల మోడీ ప్రభుత్వ కక్షపూరిత వైఖరిని నిరసించాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సదస్సు అనంతరం ఏఐపీకేఎంఎస్, ఏఐయుకేఎస్ సంఘాల అర్బన్ జిల్లా కన్వీనింగ్ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఏఐపీకేఎంఎస్ జిల్లా కన్వీనర్ గా కే.గంగాధర్ కో కన్వీనర్ గా గంగమల్లు, ఏఐయూకేఎస్ జిల్లా కన్వీనర్ గా ఎం.నారాయణ, కో కన్వీనర్ గా మల్లన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు, కూలీ సంఘాల నాయకులు ఒడ్డెన్న, శంకర్, మోహన్, నవీన్, సాయిలు, గంగారం, సీతారాం, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# మాల్తుమ్మెద ప్రభుత్వ హార్టికల్చర్ క్షేత్రంలో అగ్ని ప్రమాదం

**సూర్య , నాగిరెడ్డి పేట్,**

నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద ప్రభుత్వ హార్టికల్చర్ క్షేత్రంలో సోమవారం రాత్రి ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ అగ్ని ప్రమాదం వల్ల క్షేత్రంలో మంటలు వ్యాపించాయి .ఈ అగ్ని ప్రమాదం వల్ల క్షేత్రంలోని విలువైన మామిడి, జామ , తదితర పండ్ల చెట్ల మధ్యన విపరీతమైన పిచ్చి మొక్కలు మొలిచి అడవిని తలపిస్తోంది. అగ్నిప్రమాదం సంభవించడం వల్ల క్షేత్రంలోని విలువైన పండ్ల చెట్లు అగ్ని ప్రమాదానికి గురయ్యే ప్రమాదం ఉంది. అగ్ని ప్రమాదం జరిగిన విషయాన్ని సంబంధిత ఉన్న అధికారులకు తెలపడంతో , అధికారులు ఎల్లారెడ్డి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపక సిబ్బంది హార్టికల్చర్ క్షేత్రాన్ని చేరుకొని మంటలు ఆర్పే పనుల్లో నిమగ్నమయ్యారు. చీకటి



కావడంతో మంటలు భారీగా ఎత్తున చెల్లరేగుతుండడంతో మంటలు ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా కృషి చేస్తున్నారు. మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు.



## స్వామి వివేకానందుని బాటలో ప్రతి ఒక్కరు నడవాలి

**-బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు,కాలభైరవ ఆలయ చైర్మన్ చింతల శంకర్**

**సూర్యప్రతినిధి కామారెడ్డి**



స్వామి వివేకానందుని బాటలో ప్రతి ఒక్కరు నడుస్తూ దేశానికి మంచి భవిష్యత్తు నిర్మించాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కాలభైరవి చింతల శంకర్, కాముని శ్రీనివాస్ నేతలు అన్నారు. సోమవారం కామారెడ్డి పట్టణ కేంద్రంలోని మున్సిపల్ ఆవరణలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానందుడి జయంతిని పురస్కరించుకొని వివేకానందుడి విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూవతి, యువకులు భారతదేశ చరిత్రను సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పే విధంగా నడుము బిగించి దేశంలో ఉన్నటువంటి సమస్యల మీద పోరాడుతూ దేశాన్ని అగ్రస్థానంలో ఉంచాలని పేర్కొన్నారు. స్వామి వివేకానంద ని స్ఫూర్తిని తీసుకొని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.బీసీ సంఘానికి కులమతాలు అడ్డు కాదని సమాజంలో మనందరం కలిసికట్టుగా ముందుకెల్లి కుల మతాలను తొలగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి రాజయ్య,యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ రాజేందర్, కామారెడ్డి టౌన్ కార్యదర్శి దినేష్, యూత్ కార్యదర్శి మహేష్ బాబు,కామారెడ్డి 35 వార్డ్ ఇంచార్జ్ అనిల్,బీసీ నాయకులు సంఘ గౌడ్, పెంటయ్య,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తిప్రదాత వివేకానందుడు..

**- ఇందూరు యువత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు**

**సూర్య ఇందూరు :03**




నేటి తరం యువతకు స్వామి వివేకానంద ఆశయాలు, ఆలోచనలు దిక్సూచిలాంటివని యువి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సుజన్ కుమార్ అన్నారు.సోమవారం నగరంలోని ఇందూరు యువత స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సుజన్ కుమార్ మాట్లాడుతూ.. భారతదేశ ఔన్నత్యాన్ని,హిందూ ధర్మ గొప్పతనాన్ని ప్రపంచ నలుమూలలా చాటిచెప్పిన మహనీయుడు వివేకానందుడని కొనియాడారు.ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని, యువతలో సేవాభావాన్ని పెంపొందించేందుకు ఈ రోజు ఎంతో ప్రత్యేకమైనదని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ వివేకానంద ఆశయాలను ఆచరిస్తూ,ఆయన స్ఫూర్తితో సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మార్గదర్శి.వివేకానందఇందూరు యువత స్వచ్ఛంద సంస్థ అధ్యక్ష కార్యదర్శులు మద్దుకూరి సాయిబాబు,వాల బాలకిషన్ మాట్లాడుతూ.. వివేకానందుడి ఆదర్శాలు యువతకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. యువశక్తితోనే దేశాభివృద్ధి సాధ్యమని నమ్మిన వ్యక్తి ఆయనని గుర్తుచేశారు.

## కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా స్వామి వివేకానంద "జయంతి"

**సూర్య కామారెడ్డి టౌన్**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని 'జాతీయ యువజన దినోత్సవం' మరియు 'యువజన ఉత్సవం' సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు వివేకాన ందుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు వివేకానందుని స్ఫూర్తి వివరిస్తూ.. 'లేవండి, మేల్కొ నండి, గమ్యం చేరే వరకు విశ్రమిం చకండి' అన్న వివేకానందుని పిలుపు నేటి యువతకు దిక్సూచి అని కొనియాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.సీనియర్ అధ్యాపకులు డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, ఫిజిక్స్ కే.శ్రీనివాస్ మాట్లాడుతూ వివేకానందుని చికాగో ప్రసంగం భారతీయ సంస్కృతిని ప్రపంచానికి ఎలా పరిచయం చేసిందో వివరించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, మానసిక మరియు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తిరుమల మల్సూర్, హరీష్,నవీన్ కుమార్, శివప్రదీప్, విజయ్ పాల్గొన్నారు.

# నేడే బారాస పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు

**- ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ రాక. - మాజీ సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు**

**సూర్య ఎల్లారెడ్డి**

సంక్రాంతి పండుగ ను పురస్కరించుకుని ఎల్లారెడ్డి నియోజక వర్గ కేంద్రంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు మాజీ సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు ఒక ప్రకటనలో తెలిపారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ఆధ్వర్యంలో మన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబిం బించేలా భారీ ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జాజాల సురేందర్ ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన ఈ పోటీలు ఆడపడుచులందరినీ ఆహ్వాని స్తునారు. పోటీ వివరాలు నేడే (మంగళవారం) రోజున ఉదయం 10:00 గంటలకు స్థానిక బస్ డిపో ప్రాంగణంలో ఈ సంబరాలు ప్రారంభమవు తాయి. అని అన్నారు



రంగురంగుల రంగవల్లులతో నియోజ కవర్గ ప్రతిభను చాటేందుకు మహిళలకు ఇదొక చక్కని వేదిక అని అన్నారు విజేతలకు బహుమతులను అత్యంత ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులుగా పట్టుచీరలను మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ స్వయంగా అందజేస్తారు. మొదటి బహుమతి ఖరీదైన పట్టుచీర రెండవ బహుమతి ఆకర్షణీయమైన పట్టుచీర మూడవ బహుమతి పట్టుచీర అందజేస్తున్నట్లు తెలిపారు గెలుపోటములతో సంబంధం లేకుండా, ఈ పోటీలో పాల్గొన్న ప్రతీ మహిళకు ఖచ్చితమైన బహుమతి అందజేయ బడుతుంది. ఇది మన ఆడపడుచులందరికీ ఇచ్చేగౌరవ పూర్వక కానుక. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని మహిళలు, యువతులు అధిక సంఖ్యలో తరలివచ్చి, తమ ముగ్గుల నైపుణ్యాన్ని ప్రదర్శించి పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేయాలని బిఆర్ఎస్ నాయకులు నిర్వాహకులు పాల్గొని. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు ఆయన వెంట బారాస నాయకులు అరవింద్ గౌడ్, నెల్లి గోపాల్, రవీందర్ తదితరులు ఉన్నారు



## ఫైనల్ ఓటర్ లిస్టును నోటీస్ బోర్డుపై ప్రదర్శన...!

**- మున్సిపల్ కమిషనర్ ఏ మహేష్ కుమార్**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం మున్సిపాలిటీకి సంబంధించిన ఎన్నికల ఓటర్ లిస్టును వార్డుల వారీగా మున్సిపల్ కార్యాలయంలో, నోటీస్ బోర్డ్ పై అతికించామని మున్సిపల్ కమిషనర్ మహేష్ తెలిపారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహేష్ మాట్లాడుతూ ఇది ఫైనల్ ఓటర్ లిస్ట్ గా ఉంటుందని ఈ ఓటర్ లిస్టును మున్సిపల్ కార్యాలయం, తో పాటు తాసిల్దార్ కార్యాలయం, ఆర్డిఓ కార్యాలయం, దగ్గర ఏర్పాటు చేసినట్లు తెలిపారు పట్టణ ప్రజలందరూ ఈ లిస్టును చూసుకొవాలని సూచించారు. మొత్తం ఓటర్ లిస్టు ను పరిశీలించి ఫైనల్ గా నిర్ణయించి మున్సిపల్ కార్యాలయంలో అతికించామని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వాసంతి, వార్డ్ ఇంచార్జ్ అధికారులు, సూర్య వర్ధన్, అంజన్న, కాశిరాం, గంగాధర్, రాజారెడ్డి, శ్రీకాంత్, సుజాత,, జ్యోతి, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా నూతపల్లి గంగాధర్ ఎన్నిక..

**సూర్య ఇందూరు**

విద్యుత్ ఉద్యోగుల ఆర్టిజన్ల కార్మికుల నిజామాబాద్ జిల్లా జాక్ చైర్మన్ అన్ని యూనియన్ల నాయకత్వం ఆమోదంతో ఏకగ్రీవంగా నూతపల్లి గంగాధర్ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... విద్యుత్ ఉద్యోగుల ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషిగా సేవలు అందిస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా అన్ని యూనియన్ల నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నటువంటి కార్మిక మిత్రులకు సేవ చేయడానికి నా వంతు కృషి తూచా తప్పకుండా ఉంటుందని ఈ సందర్భంగా తెలియ జేస్తున్నాను. ఆర్టిసన్ శాశ్వత సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాన్ని కూడా పూనుకుంటామని మీకు మరొకసారి విజ్ఞప్తి చేస్తూ ఉన్నాను. గత పాలకులు చేసిన నిర్వాకంతో మా విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులకు అన్యాయం జరిగిన మాట నగ్న సత్యం స్టాండింగ్ రోల్స్ వర్తింప చేస్తానని మాకు నిండా అన్యాయం చేసిన గత పాలకులు ఈ ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మాకు న్యాయం జరుగుతుందని పూర్తి విశ్వాసం మాకు ఉన్నది. నిజామాబాద్ జిల్లా లో పాల్గొన్న రాష్ట్ర జాక్ చైర్మెన్ సతీష్ రెడ్డి,కన్వీనర్ సాయిలు ఫీఆణజా జాక్ చైర్మెన్ సికిందర్ కన్వీనర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.



## సాదాసీదాగా సామాజిక తనిఖీ ప్రజా వేదిక

**సూర్య రెంజల్**



ఉపాధి హామీల నిర్వహించిన పనులపై సామాజిక ప్రజా వేదికను సాదాసీదాగా కొనసాగింది. సోమవారం రెంజల్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ 17వ విడుద సామాజిక తనిఖీ ప్రజా వేదికను ఎంపీడీవో కమలాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి సాయ గౌడ్ పాల్గొని, సామాజిక తనిఖీలో ఉపాధి హామీలో చేపట్టిన పనుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధి హామీల నిర్వహణ సమయంలో కూలీలకు వేతనాలు వివరాలను మరియు మొక్కల వివరాలను వాటి స్థానంలో పొరపాట్ల యొక్క వాటిని కూడా ప్రజా వేదికలో తెలపడం జరిగింది. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా గ్రామాలలో మహిళా సంఘాల భవనానికి 10 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సామాజిక తనిఖీలో జరిగిన అవకతవకల పై ఎంపీడీవో ద్వారా విచారణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో నారాయణ, సూపర్డెంట్ శ్రీనివాస్, ప్రోగ్రాం మేనేజర్ అశోక్, ఎస్ఆర్పి తిరుపతి, ఏపిఓ రమణ, ఈసీ శరత్, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా163 వ వివేకానంద జయంతి.

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు అగల్ దివిటీ రాజేష్ ఆధ్వర్యంలో సోమవారం బిజెపి నాయకులు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజేష్ మాట్లాడుతూ వివేకానందుని బోధనలు యువతకు దశ,దిశ నిర్మాణం చేసినట్లు తెలిపారు వివేకానందుడు అమెరికాలోని చికాగో నగరంలోజరిగిన ప్రపంచసర్వమత సమ్మేళనంలో మన భారతదేశం నుండి హిందూ మతానికి ప్రాతినిధ్యం వహిస్తూ ఈ సమ్మేళనానికి హాజరై ప్రపంచ నలుమూలల నుండి వచ్చిన అశేష జన వాహిని కి హిందూ ధర్మ విలువలను వాటి ఆవశ్యకతను మానవజాతికి ఎంత అత్యవసరమో వివరించారు, అనంతరం బిజెపి సీనియర్ నాయకులు బత్తిని దేవేందర్, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ మర్రి బాలకిషన్ , మాట్లాడారు వారు మాట్లాడుతూ వివేకానంద స్వామి నలుమూలల ఆయన బోధనలు వ్యాప్తి చెందాయని ఈనాటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు ఈ కార్యక్రమానికి మాజీ అధ్యక్షులు కుసల కంతి సతీష్. ఎస్ ఎన్. రెడ్డి . ప్రధాన కార్యదర్శులు. శ్రీను. శంకర్. మాజీ ఎంపీపీ. నక్క గంగాధర్ .సీనియర్ నాయకులు బలరాజ్ . మల్లయ్య బిజెపి మండల మహిళ మోర్చా . నాయకురాలు మ్యాతరి సుజాత శ్రీనివాస్ యువ నాయకులు. గజ నంద్. శివ. దశరథ్. అల్లం పండరి..దేవేందర్. శివ. బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మహిళ సర్పంచ్‌ని సన్మానించిన మహిళ సంఘం .

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల పరిధిలోని తిమ్మారెడ్డి గ్రామంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బుజ్జిగాడు అనసూయ గంగారెడ్డి ని సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో డ్వాక్రా మహిళా సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళ సర్పంచ్ బుజ్జిగాడు అనసూయ గంగారెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని, డ్వాక్రా సంగం అందించే సహకారంతో మహిళలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిసి రమేష్ గౌడ్, ఆంజనేయులు, అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు


**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని గ్రామంలోని శివాలయంలో సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర జడ్పిటిసీల ఫోరం ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి ఈ పూజల్లో పాల్గొని శివలింగానికి అభిషేకం గావించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి వేదమంత్రోచ్చారణల మధ్య అభిషేకం, ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. అనంతరం మనోహర్ రెడ్డి శివుని దర్శించుకుని రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పుణ్యప్రదంగా తీర్చిదిద్దారు.

## ప్రతి రైతు గుర్తింపు కార్డులు చేసుకోవాలి

**సూర్యలింగంపేట్**



పాస్ బుక్ కలిగిన ప్రతి రైతు గుర్తింపు కార్డు చేసుకోవాల వ్యవసాయ విస్తీర్ణాధికారి రాకేష్ అన్నారు. ఆయన సోమవారం లింగంపేట్ మండలంలోని కన్నాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సంజీవులు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ పథకాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందాలంటే గుర్తింపు కార్డులను తప్పకుండా చేసుకోవాలని సూచించారు. సమీప మీసేవ ద్వారా కానీ లేదా రైతు రైతు వేదిక కార్యాలయంలో సంప్రదించి చేసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఓం ప్రకాష్,రైతులు కాశీరాం,రమేష్,అశోక్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీతను బహుకరించిన పరమహంస మంగి రాములు మహారాజ్

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ ఎక్స్ రోడ్డు వెళ్లే మార్గం అమీనాపూర్ (సీతారాంపల్లె) సమీపంలోగల శ్రీ రాజరాజేశ్వరి టెంపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేల్పూర్ శివాలయంలో సోమవారం స్వామి వివేకానంద 163 వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతిష్టను, భారతదేశ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద జయంతోత్సవ సభకు శివాలయం వ్యవస్థాపక కమిటీ చైర్మన్ పన్నాల రాజేశ్వర్ రెడ్డి సభకు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి, ప్రధాన వక్త పలుగు గుట్ట శ్రీ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు, పరమహంస పరివ్రాజకులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బాలయోగి మంగి రాములు మహారాజ్ (శ్రీ శ్రీ శ్రీ కేదారానంద స్వామీజీ) జ్యోతి ప్రకాశనం చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. “యువశక్తి దేశభక్తి” అనే అంశంపై మంగి రాములు మహారాజ్ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన ప్రముఖ కవి కంకణాల రాజేశ్వర్ కు హిందువుల పవిత్ర గ్రంథం భగవద్గీత సత్ గ్రంథన్ని మంగి రాములు మహారాజ్ బహుకరించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్ మాట్లాడుతూ స్వామీజీ అమృత హస్తాలచే భగవద్గీతను స్వీకరించడం అమితానందంగా ఉంది అని అన్నారు. కార్యక్రమంలో అవధూత రామకృష్ణానంద్ స్వామి, కోరెం గోపి స్వామి, పాకాల దశాగౌడ్, బొంపెల్లి గంగాధర్ గుప్తా, వడ్నాల రమేశ్, సీతారాం పల్లె సర్పంచ్ గుండెం సౌందర్య నవీన్, మోతె సర్పంచ్ డొల్ల రమేశ్ రెడ్డి మరియు వివిధ గ్రామాల భజన కళాకారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.